లోక్ అదాలత్‌ను సద్వినియోగం అయ్యేలా చూడాలి

-అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:
వచ్చే మాసం మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు తమ వంతు కృషి సల్పాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్‌రావు అన్నారు. గురువారం సంగారెడ్డి కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు ఆధ్వర్యంలో బ్యాంక్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ లోక్‌అదాలత్‌తో మోటారు వాహనాల ప్రమాదం కేసులు, బ్యాంక్ మొండి బకాయిలు, చిట్ ఫండ్ ఈపి కేసులు రాజీపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, క్లైమెట్ న్యాయవాదులు పాల్గొన్నారు.

23 నుంచి సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి
సిద్దిపేట జిల్లాలో సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ఈ నెల23 నుండి పీఏసిఎస్ ద్వారా క్వింటాల్‌కు రూ.6760ల చొప్పున సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు మార్క్‌ఫెడ్ డిఎం క్రాంతి గురువారం తెలిపారు. రైతులకు న్యాయమైన రాబడిని నిర్ధారించడంపై దృష్టి సారించి, జిఓఐ నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) వద్ద సేకరణ నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలోని సన్ ఫ్లవర్ కొనుగోలు కోసం సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, కట్కూరు (అక్కన్నపేట మండలం), బెజ్జంకి, చిన్నకోడూరు, తొగుటలను ఏఎంసీ కేంద్రాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని పొద్దుతిరుగుడు రైతులందరూ తమ ఉత్తత్తులను ఎంఎస్‌పికి విక్రయించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కొనుగోళ్ళ ప్రక్రియలో పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్, విద్యుత్‌అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించిన మంత్రి పొన్నం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి
సిద్దిపేట పట్టణంలో బుధవారం రాత్రి విద్యుత్ కేంద్రంలో 220కెవి/132 ట్రాన్స్ఫార్మర్స్ పేలిపోయి అంతరాయం కలిగిన నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పటేల్, విద్యుత్ అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి బీసి సంక్షేమ,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించి ప్రమాదానికిగల కారణాలను అడిగి తెలుసుకుని గృహ, వాణిజ్య అవసరాలతోపాటు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గృహ వినియోగదారులు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుండి ట్రాన్స్‌కో డైరెక్టర్ జగత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, విద్యుత్ ఎస్ఇ, అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పక్క ట్రాన్స్‌ఫార్మర్‌కు వ్యాపించకుండా చర్యలు తీసుకుని సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ నుండి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించడం జరిగిందన్నారు. బుధవారం ఉదయం 5 గంటలకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. విద్యుత్ ప్రమాదానికి కారణాలను తెలుసుకునేం దుకు, నష్టం అంచనా వేయడానికి ప్రాథమిక విచారణ జరిపించేందుకు ప్రభుత్వం తరపున అధికారులను ఆదేశిస్తామని తెలిపారు. పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చాలాపాతదని ఇప్పటికే దానికి కెపాసిటి మించి పనిచేసిందన్నారు.

అంగరంగ వైభంగా గద్దెకు చేరిన సమ్మక్కతల్లి

డప్పు చప్పుళ్లతో అమ్మవారిని గద్దెకు తీసుకువస్తున్న దృశ్యం

నంగనూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో సమక్క-సారలమ్మ జాతర ఉత్తవాల్లో భాగంగా గురువారం రోజున వైభవంగా సమ్మక్క గద్దెకు చేరుకుంది. సమ్మక్క-సారలమ్మ గెద్దల సమీపంలో గల పిలి గుండ్ల నుంచి సమ్మక్క తల్లిని శివసత్తుల పూనకాల నడుమ, డప్పు చప్పుళ్ళతో అంగరంగ వైభంగా గద్దెల వద్దకు తరలించారు. ఈ సందర్భంగా జరిగిన అపూర్వ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పిలి గుండ్ల నుంచి గద్దెల వరకు కిక్కిరిసి పోయారు. బుధవారం సారలమ్మ గద్దెకు రాగా గురువారం సమ్మక్క తల్లి గద్దెలకు చేరుకోవడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు మండల నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు భారి ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకునే అవకాశం ఉన్నందున ఆలయ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా శనివారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేయనున్నారు.

మాడల్ స్కూల్‌లో ప్రవేశాలకు చివరి తేదీ మార్చి 2

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండలపరిధిలోని జక్కపల్లి మాడల్ స్కూల్‌లో ప్రవేశాలకు 2024 మార్చి 2 వ తేదీ వరకు చివరి గడువు ఉందని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జక్కపల్లి మాడల్ స్కూల్‌లో 6వ తరగతి 100 సీట్లతో పాటు 7వ తరగతి, నుండి 10 వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవడానికి మార్చి 2వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు. ఇందులో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ ఏప్రిల్ 7వ తేదీ నిర్వహించ బడుతుందని తెలిపారు. 7వ తేదీ ఆదివారం 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు ప్రవేశపరీక్ష ఉంటుందని అదేవిదంగా 7 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఎప్రిల్ 7 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్షలు ఉంటాయని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

హుస్నాబాద్ సస్యశ్యామలంగా విలసిల్లాలి

సమ్మక్క జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : నిత్యం కరవుకోరల్లో విల విల్లాడుతూ రైతాంగం చిక్కిశల్యమైన గత రోజులు మళ్లీ పునరావృతం కాకుండా ఇక్కడి ప్రాజెక్టు జలవనరులతో కళకళలాడుతూ ప్రజలు సురక్షితంగా జీవించాలని కోరుకుంటూ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అకాంక్షించారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు తెలంగాణ పోరాట వనితలైన సమ్మక్క సారలమ్మల జాతర పందర్భంగా ఆయన హుస్నాబాద్ పట్టణంలో నిలువెత్తు బంగారం తులాభారంవేసి అమ్మవార్లకు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యం అలక్ష్యంతో ప్రజలను ఇక్కట్లకు గురిచేయకుండా ప్రస్తుత ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ ముందుకు సాగుతుందని ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో చౌర్మన్ బొలిశెట్టి శివయ్య,టిపిసిసి అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి,సీనియర్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్,మైదంశెట్టి వీరన్న,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మరవిందర్,కౌన్సిలర్ వల్లపు రాజు,పున్న సది,లావుడ్య సరోజన, బంక చందు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు తులాభారం వేస్తున్న దృశ్యం

ఆదర్శ పట్టణంగా ఇక సిద్దిపేట

సిద్దిపేట అభివృద్ధికి 98.51 కోట్ల నిధులకు పాలకవర్గం ఆమోదం.. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలి : అదనపు కలెక్టర్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి ..
మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు సంపూర్ణ సహకారంతోనూ ఇక్కడి స్థానిక పాలకమండలి సభ్యుల తోడ్పాటుతో కలిసి సిద్దిపేట పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అందుకోసం నిధులను ప్రాధాన్యత క్రమంలో వెచ్చించి అభివృద్ధిలో దూసుకెళ్ళాలా ప్రణాళిక ప్రకారం అడుగులు వేయనున్నట్లు సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గురువారం సిద్దిపేట పట్టణ మున్సిపాలిటీ కడవేర్గు మంజులరాజనర్సు అధ్యక్షతన సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహించగా సిద్దిపేట బల్ధియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ సమక్షంలో జిఏవో రాములు చదివి విన్పించగా ఈ 2024-2025 వార్షికబడ్జెట్‌ను 98.51 కోట్ల బడ్జెట్‌ను చైర్‌పర్సన్ మంజులరాజనర్సు ప్రవేశపెట్టగాపాలకమండలి సభ్యులు అమోదించారు.ఇందులో ప్రధానంగా వార్షికబడ్జెట్‌లో 1లక్ష రూపాయలను మిగులు బడ్జెట్‌గా అంచనా వేశారు.ఇందులో పన్నుల రూపంలో 13.78కోట్ల రూపాయల నిధులు పన్నులవి కాకుండా 23.11కోట్ల డిపాజిట్‌లు అడ్వాన్స్‌ల రూపంలో రుణాల రూపంలో 24.88కోట్లు ప్రణాళిక,ప్రణాళికేతర గ్రాంట్ల కింద 29.65కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు.ఇతర గ్రాంట్ల కింద 07.07కోట్లు ఆదాయం వస్తుందని సమావేశంలో సభ్యులకు వివరించారు.ఇందులో వ్యయం కింద పన్నుల రూపంలో 28.33కోట్లు ఇతర నిర్వహణ వ్యయాల కింద 07.57కోట్లు,పెట్టుబడి వ్యయం కింద 98లక్షలు,వివిధ పథకాల కొరకు 65లక్షలు ప్రతిపాదిత బడ్జెట్ ఉంటుదని తెలిపారు.వ్యయంలో వెనకబడినతరగతుల వీధులలకు చెందిన మురికికాలువల విలీన గ్రామాల్లో మౌళికవసతుల అభివృద్ధికి 33లక్షల రూపాయలను వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు.అదే విధంగా 2023-2024బడ్జెట్ అంచనా 124.54కోట్ల రూపాయలు కాగా సవరించిన బడ్జెట్ మేరకు 71.95కోట్లుగా నమోదు అయిందన్నారు.ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి,వైస్‌చైర్మన్ జంగిటి కనకరాజు,కౌన్సిల్‌సభ్యులు,కోఆప్షన్‌సభ్యులు,మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు,

-ఇక ఆదర్శపట్టణంగా సిద్ధిపేట..చైర్‌పర్సన్ కడవేర్గు మంజులరాజనర్సు..

సమావేశంలో వార్షికబడ్జెట్ అమోదానికి సహకరించిన పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతతో పాటు అభినందనలు తెలుపుతూ మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు అకుంఠిత సహకారంతో అభివృద్ధిపథంలో దూసుకెతామని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులరాజనర్సు అన్నారు.

-ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలి -అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

పట్టణంలోని వార్డుల్లో అక్కడి పనులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టాలని అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ మున్సిపల్‌కు సూచించారు.పట్టణ ప్రజల అశయాల మేరకు కష్టపడి పనిచేస్తూ ప్రజల ఆశాయాలకు అనుగుణంగా పనిచేసి మంచి పేరుతో పాటు గుర్తింపును తీసుకురావాలని గరిమాఅగర్వాల్ సభ్యులకు సూచించారు.

సిద్దిపేట మున్సిపాలిటీ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

-అధికారులకు కలెక్టర్ సూచన

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: త్వరలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా పూర్తయ్యేలా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. గురువారం పరీక్షల నిర్వాహణపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తారీఖు వరకు ఉదయం 9.30 గంటల నుంచి పదవ తరగతి పరీక్షలు జిల్లాలో 121 పరీక్ష కేంద్రాల్లో 22,045 మంది విద్యార్థులు (బాలురు 11134, బాలికలు 10911) పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తారీఖు వరకు ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో 52 పరీక్ష కేంద్రాల్లో 36153 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ప్రశ్న పత్రాలను భద్రపర్చేందుకు 17 పోలీసు ఠాణాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. మాస్ కాపీయింగ్ జరిగనట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవరావు, డిఈఓ వెంకటేశ్వర్లు, డిఎం హెచ్‌ఓ గాయత్రి, ఆర్‌డిఓలు రవీందర్‌రెడ్డి, రాజు, పాండు, విద్యుత్ శాఖ టెక్నికల్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎంవి ఇన్స్పెక్టర్ లావణ్య, ఆర్టీసి అధికారులు, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి సహకరిస్తా

-జిల్ల పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

గీత భూపాల్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: పట్టణంలోని గీతా భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సం గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లాపరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ ప్రొటెంచైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వంపైనే ఆధారపకుండా కార్పొరేట్‌స్థాయిలో సొంత నిధులతో, ఇతరుల సహాయంతో గీతా భూపాల్‌రెడ్డి జూనియర్ కళాశాలను నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు. 30 మంది విద్యార్థులో ప్రారంభమైన కళాశాలలో నేడు 1200 మంది విద్యార్థులు విద్యను అందుకుంటున్నారన్నారు. కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ చేశారు. శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో కళాశాలను నిర్మించినట్లు గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేపడితే నాయకులకు ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు గూడెం మదుసూదన్‌రెడ్డి, ఆల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, సిఐ నరేందర్ రెడ్డి, ఎస్ఐ శశికాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్,పటాన్‌చెరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, పరమేష్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లి పిహెచ్‌సిని సందర్శించిన ఒడిస్సా వైద్య బృందం

కుకునూరుపల్లి పిహెచ్‌సిలో వైద్య సేవలు సంతృప్తికరం

కొండపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఒడిస్సా రాష్ట్ర నేషనల్ హెల్త్ మిషన్ వైద్య బృందం. గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిని వైద్య బృందం సభ్యులు సుమన్, సమంత్‌ల అధ్వర్యంలో సందరి ్శంచి అరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు ఇమ్యునైజెషన్, డేలివరీలను, ఓపి, ఐపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేషనల్ ప్రోగ్రాంల వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రజిని, డాక్టర్ బల్వీందర్ సింగ్, డాక్టర్ పర్వీన్‌లు ఒడిస్సా బృందం సభ్యులకు అరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. అరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిసెర్చ్ అసోషియేట్ సభ్యురాలు మౌనిక, స్టాఫ్ నర్సు సుమిత్ర దేవి, సూపర్‌వైజర్ సుజాత, వైద్య సహయకులు కైలాస్, మేల్ వర్కర్ దుర్గ గౌడ్, టీబి సూపర్‌వైజర్ ఎం డి వాల్లీ, డాటా అపరేటర్ రుక్మిణి, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలి

కొండపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : కజ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడడంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇరు వర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేశారు. గతంలో ఖమ్మంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 1061 ప్రభుత్వ భూమి కజ్జాకు గురవుతుందని జిల్లా కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవో, కొండపాక తహసీల్దార్‌కు గ్రామస్తులు వినతి పత్రాలు అందించి భూమి కజ్జాకు గురి కాకుండా కాపాడాలని కోరారు. రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలో అదికారులు నిర్లక్ష్యం వహించడంతో గ్రామస్తుల మద్య గురువారం గొడవ జరిగిందని వారు వాపోయారు. ఇప్పటికైన రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కజ్జానుండి కాపాడి గ్రామంలో శాంతిభద్రలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ భూమి విషయంలో 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కొంత మంది వ్యక్తులు పిర్యాదు సైతం చేసినట్లు తెలిసింది.

ప్రభుత్వ భూమి కజ్జా విషయంలో గొడవ పడుతున్న గ్రామస్తలు

నేడు మంత్రి దామోదర్ రాజనర్సింహా రాక

జహీరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:
ఈ నెల 23వ తేదీన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా జహీరాబాద్ పట్టణంలో పర్యటించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని 11.30 గంటలకు మున్సిపల్ సమావేశ మందిరంలో అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. 12 గంటలకు ఏరియా ఆసుపత్రికి చేరుకుని నిర్మాణంలో ఉన్న మాతా శిశు కేంద్రాన్ని మంత్రి పరిశీలిస్తారన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు మహేంద్రా గెస్ట్ హౌజ్ చేరుకుని మధ్యాహ్న భోజనం చేస్తారన్నారు. 2 గంటల 45 నిమిషాలకు ఝరాసంగం మండలం బర్దిపూర్‌లో నూతనంగా నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేస్తారని అధికారులు, పార్టీ వర్గాలు వివరించాయి.

ఇటుక అక్రమ తయారీ

- యథేచ్ఛగా ఇటుక బట్టీల వ్యాపారం
- ప్రభుత్వ పన్ను ఎగవేత..
- కన్నెత్తి చూడని అధికారులు
- రోడ్ల పక్కనే ఇటుక బట్టీలు..

నారాయణఖేడ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా మైనింగ్, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పొల్యూషన్, అటవీ, కార్మికశాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. నారాయణఖేడ్‌తో పాటు నిజాంపేట, కల్హేర్, సిర్గాపూర్, తడ్కల్ తదితర మండలాల్లో పుట్టగొడుగుల్ల ఇటుక బట్టీలు అనేకం వెలిశాయి. అక్రమంగా ఇటుకలు తయారుచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఇష్టానుసారంగా ఇటుకల వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏజెన్సీ ఏరియాలో అక్రమంగా ఇటుకలు తయారు చేయరాదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటి నిబంధనాలకు ఇటుక బట్టీ యజమానులు తుంగలో తొక్కి మూడు పువ్వులు ఆరుకాయలుగా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాత వ్యాపారం చేపట్టాలి. ప్రభుత్వానికి పన్ను చెల్లించి అనుమతులు ఉన్న తర్వాతే ఇటుకల విక్రయాలు చేపట్టాలి. నారాయణఖేడ్ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారుల పక్కనే అనేక ఇటుక బట్టీలు ఉన్నాయి. కాని అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇటుకలను తయారు చేసేందుకు ఆయా మండలాల్లోని చెరువుల్లోని నల్ల మట్టిని తవ్వుకుని నిల్వఉంచుకుంటున్నారు. అక్రమంగా చెరువుల నుంచి నల్లమట్టితో పాటు ఎర్రమట్టిని అసైన్స్ భూముల నుంచి యజమానుల తెచ్చి ఇటుకలను తయారుచేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, అటవీ శాఖ అధికారులు కొన్ని సంవత్సరాల నుంచి ఇటుక బట్టీలను తనిఖీలు చేసిన దాఖలాలులేవు.నారాయణఖేడ్ ప్రాంతంలో కొన్ని రోజులుగా ఇటుక బట్టీలకు మోదుగ, చింత, వేప తదితర రకాల కట్టెలను ఆయా అక్రమ కట్టెల వ్యాపారులు ట్రాక్టర్లతో, లారీలతో ఇటుక బట్టీలకు సరఫరా చేస్తున్నా అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ఫలితం లేకపోతుంది. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి ఇటుక బట్టీలకు కట్టెలు సరఫరా కాకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఏఎస్ఎండబ్ల్యూ అనుమతి తప్పనిసరి:
ఇటుకబట్టీల్లో లేబర్లు పనిచేయాలన్న యాజమానులు ఏఎస్ఎండబ్ల్యూ అమనుతి తప్పనిసరిగాఉండాలి. ఈ అనుమతి 1 నుంచి 30 లోపు మంది ఉన్నట్లయితే సహాయ కార్మిక శాఖ అధికారి నుంచి, 30 నుంచి 100 వరకు పనిచేసినట్లయితే జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నుంచి అనుమతి తప్పనిసరి.101 నుంచి ఆ పైన ఉంటే డిప్యూటీ కమిషనర్ నుంచి ఇటుక బట్టీల యాజమానులు ఈ సర్టిఫికెట్లు తీసుకుని ఉండాలి. కాని నారాయణఖేడ్ ప్రాంతంలో ఏ ఇటుక బట్టి యజమానీ ఇప్పటివరకు సరిఫికెట్ తీసుకోక పోవడం ప్రభుత్వ ఆదాయానికి నష్టమే.

ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న బాల కార్మికులు

ఇటుక బట్టీలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న కట్టెలు

చెరువుల నుంచి అక్రమంగా తరలించిన నల్లమట్టి

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

చేర్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : చేర్యాల పట్టణం శివారు రోళ్ళబండలో అక్రమంగా నిల్వఉంచిన రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్, చేర్యాల పోలీసులు పట్టుకున్నారు. గురువారం అక్రమంగా బోలోరో వాహనంలో 12 టన్నుల బియ్యాన్ని తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు వారు తెలిపారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన నూనె శెఖర్, నల్లమల శ్రీధర్, కళ్యాణపురం సిమిలర్ చుట్టుపక్క గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం 12 టన్నులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్‌కు అమ్మడానికి తరలిస్తున్నారని సమాచారంపై సిద్ధిపేట టాస్క్‌ఫోర్స్ ,చేర్యాల పోలీసులు వెళ్ళి రైడ్ చేసి వాహనంలో ఉన్న 12 టన్నుల పీడిఎస్ బియ్యాన్ని పట్టుకుని చేర్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్‌బియ్యం, నిందితుడితో పోలీసులు

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

- వేణుగోపాల్ స్వామి దీమా

సికిం ద్రాబాద్ భారత్ జూడో న్యాయ్ యాత్రను ప్రారంభించిన కాంగ్రెస్ నేత వేణుగోపాల్ స్వామి తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కా ంగ్రెస్ సీనియర్ నేత సి.ఏ. వేణుగోపాల్ స్వామి దీమా వ్యక్తం చేశారు. గురువారం పరేడ్ గ్రౌండ్ నుంచి మెట్టుగూడ చౌరస్తా వరకు నిర్వహించిన భారత్ జూడో న్యాయ్ యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 యేండ్ల బిజెపి పాలనలో దేశంలో అభివృద్ధి జరగలేదన్నారు. రాముడి పేరును అడ్డం పెట్టుకొని బిజెపి లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలకు అతీతంగా మానవత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉంటారని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 304 ఎంపీ సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ తనకు కెటాయిస్తే 2 లక్షల మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు.

లాల్‌బజార్ మహంకాళి ఆలయాన్ని కబ్జా చేస్తే సహించేది లేదు : మురళీ, సరిత

లాల్‌బజార్ మహంకాలి ఆలయ పరిరక్షణ వేధికలో ప్రసంగిస్తున్న మురళీ ముదిరాజ్, బిజెపి నాయకురాలు నాగినేని సరిత తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
కంటోన్మెంట్ 7వ వార్డులోని లాల్ బజార్‌లోని చౌరస్తాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాలి ఆలయ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆలయ అభివృ ద్ధి కమిటీ అధ్యక్షులు మురళీ ముదిరాజ్, బిజెపి నాయకురాలు నాగినేని సరితలు తెలిపారు. బుధవారం రాత్రి ఆలయం వద్ద ఏర్పా టు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయ స్థలాన్ని కొందరు వ్యక్తులు రెవెన్యూ, దేవదాయ శాఖ అధికారులకు ముడుపులు చెల్లించి ఆయా స్థలాలను రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులకు రిజస్ట్రేషన్ చేసిన అధికారులపై,ఆలయ ఆస్థలాన్ని అక్రమించుకునేందుకు చదును చేస్తున్నభూ కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లాల్‌బజార్ ప్రజలకు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలన్నారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలి : భాగ్యశ్రీ

కంటోన్మెంట్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మురికివాడల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులుప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీ తెలిపారు. మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 7వ వార్డు పెద్ద కమేళాలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఘనంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం శంకుస్థాపన..

ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్‌లో గల బాలాజీ నగర్‌లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు, గొట్టిముక్కల భాస్కర్‌రావు, సాదుప్రతాప్‌రెడ్డి, ఆలయ ఫౌండర్, చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ట్రెజరర్ చిత్త భాస్కర్, సెక్రటరీ ప్రభాకర్, సతీష్, జగదీష్, సింగంశెట్టి రాజు, సునీల్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి నాయకులు కాంగ్రెస్‌లో చేరిక..

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి డివిజన్‌కి చెందిన ఐఎన్‌టియుసి కార్మిక విభాగం నాయకులు మామిళ్ళ ఆనంద్ నాయి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆనంద్‌కి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మాజీ వైస్‌చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మేకల మండి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : తలసాని

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మేకల మండి ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, హెచ్.ఎం.మల్లికార్జున్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
మేకల మండి ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి ప్రత్యేక 65 లక్షల రూపాలయ నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఆ పాఠశాల సాధన కమిటీ సభ్యులు జర్నలిస్టు ఇ.చంద్రశేఖర్,శేషగిరి రావు, నరి ్సంగ్‌రావ్, హెడ్ మాస్టర్, మల్లికార్జున్ రెడ్డిలు గురువారం సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. పాఠశాల అభివృద్ధికి గతంలో కోటీ 80 లక్షలు మంజూరుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. పెండింగ్ పనుల అభివృద్ధికి ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్‌కు లేఖ పంపి నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

లష్కర్‌ను జిల్లాగా మార్చాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు వినతి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
లష్కర్ జిల్లా సాధన కోసం తాము చేపట్టే పోరాటానికి మద్దతును ఇవ్వాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో నూతనంగా లష్కర్ జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ఏర్పాటైన జిల్లా సాధన సభ్యులు గురువారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న హైదరాబాద్ జిల్లా పరిధి విస్తరించిన కారణంగా పరిపాలన సౌలభ్యం కోసం లష్కర్ జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 జీహెచ్‌ఎంసీ డివిజన్‌లు నూతన జిల్లా పరిధిలో ఉన్నాయని వివరించారు. తమ పోరాటంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నుండి గెలుపొందిన కేంద్ర మంత్రిగా వ్యవహరిస్తున్న జి. కిషన్‌రెడ్డి హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులతో పాటు ఈ ఏడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను కూడా కలిసి వినతిపత్రాలను అందజేయనున్నట్లు చెప్పారు. లష్కర్ జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళతామని చెప్పారు. నూతన జిల్లా ఏర్పాటయ్యే వరకు అన్ని వర్గాల భాగస్వామ్యంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యాక్రమంలో సమితి ప్రధానకార్యాదర్శి సాదం బాలరాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, మిట్టపల్లి బాబురావు, రవీందర్‌సాగర్, కృష్ణ, అశోక్, సునిల్ ఇతర నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు

భారతీయ సంస్కృతికి ప్రతిబింబం సంస్కృతం : సంస్కృత అకాడమీ డైరెక్టర్ ఆచార్య నీలకంఠం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
ప్రాచీనకాలం నుండి భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా సంస్కృతం నిలిచిందని సంస్కృత అకాడమీ సంచాలకుడు ఆచార్య కొళొజ్జల నీలకంఠం అన్నారు. తెలుగు భాష, సాహిత్య వికాసానికి విశేష కృషిచేస్తున్న తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా వేదాలంకార ఆచార్య ముదిగంటి గోపాల్‌రెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, ప్రాచీన వ్రాతప్రతుల గ్రంథాలయం పూర్వ సంచాలకుడు ఆచార్య శ్రీపాద సుబ్రహ్మణ్యం, ప్రముఖ రచయిత్రి, పరిశోధకురాలు డా. ముదిగంటి సుజాతారెడ్డి తదితరులు పాల్గొని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కె.నీలకంఠంకు ముదిగంటి గోపాల్‌రెడ్డి సాహితీ పురస్కారం, 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు. సంస్కృతానికి భారతదేశం పుట్టినిల్లే అయినా విదేశీయులు మనకంటే ఎక్కువగా సంస్కృతాన్ని అధ్యయనం చేస్తున్నారని శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో అన్నారు. అయితే ఇతర భాషలకంటే సంస్కృతాన్ని అక్కున చేర్చుకొన్నది తెలుగుభాషేనని ఆనందాన్ని వ్యక్తపరిచారు. చెన్నయ్య సభకు స్వాగతం పలుకగా చివరిగా సాహితీ పురస్కార స్వీకర్త కె.నీలకంఠం ఆధునిక కాలంలో సంస్కృత భాష ప్రాధాన్యం అనే అంశంపై సవివర ప్రసంగం కావిస్తూ సంస్కృతాన్ని అధ్యయనం చేస్తే పలు శాస్త్రాలలో అవగాహన ఏర్పడుతుందని, అందుకే కేంద్రప్రభుత్వం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి విశేష ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు.

నీలకంఠంను సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న శివారెడ్డి, సుబ్రహ్మణ్యం, సుజాతారెడ్డి, చెన్నయ్య

విద్య సామాజిక న్యాయరంగాల్లో పూలే సేవలు చిరస్మరణీయం : వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

ఒ.యూలో పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వీసి ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

తార్నాక, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే సేవలు ఈ తరానాకి ఆదర్శమని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతి బాపూలే రీసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ.రవీందర్ మాట్లాడుతూ సామాజిక సాధికరత కోసం పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. సాధికారత, కోసం పాటుపడ్డ పూలే ఖ్యాతిని గౌవరించుకోవడం కోసం విగ్రహావిష్కరణ మైలు రాయిగా నిలుస్తుందన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే రీసర్చ్ సెంటర్, బీసీ సెల్ డైరెక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో సమగ్ర, సాధికారత లక్ష్యంగా కృషి చేయాల్సిన అసరం ఉందన్నారు.ఇందుకోసం తమకు మద్దతుగా నిలుస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంకు, ఫ్యాకల్టి సభ్యులకు కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, మైనార్టీ సెల్ డైరెక్టర్ డా. సయ్యదా అజీమున్నీసా, బిఆర్‌అంబేద్కర్ రీసర్చ్ సెంటర్, ఎస్సీ,ఎస్టీ, సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు తదితరులు పాల్గొన్నారు.

-ఒ.యూలో పూలే విగ్రహ ఆవిష్కరణ

మణికొండ మున్సిపల్‌లో వీగిపోయిన అవిశ్వాసం

- హాజరుకాని చైర్మన్, ఆయన వర్గం

- అవిశ్వాసంకు హాజరైన 10.మంది కౌన్సిలర్లు

నార్సింగి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :
మణికొండ మున్సిపాలిటీలో 10.మంది కౌన్సిలర్లు చైర్మన్ కస్తూరి నరేందర్‌పై పెట్టిన "అవిశ్వాసం" వీగిపోయింది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 20.మంది కౌన్సిలర్లు ఉండగా, 13.మంది కౌన్సిలర్లు అవిశ్వాసం సమావేశంకు హాజరవ్వాల్సి ఉంది. కానీ 10.మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరవడంతో అధికారులు అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. అధికారులు అధికార పార్టీ ఒత్తిడితో మాకు సమయం ఇవ్వలేకపోయారని, దీని వల్లనే మేము చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని కౌన్సిలర్లు తెలిపారు. అవిశ్వాసంలో మేము గెలుస్తామని భయపడ్డ చైర్మన్ నరేందర్ ఈ సమావేశానికి హాజరు అవ్వలేదని, గోవాలో క్యాంపు రాజకీయాలు నడుపుతున్నాడని ఆరోపించారు. తమకు పూర్తి మద్దతు లేకపోయినా కౌన్సిలర్లు అవిశ్వాసానికి వెళ్లి అబాసుపాలయ్యారని స్థానికులు చర్చించుకుంటున్నారు. మొదట కేవలం 8.మంది సభ్యులు రావడంతో అధికారులు సమావేశంను 12:30.గంటలకు వాయిదా వేశారు. అప్పుడు కేవలం 10.మంది మాత్రమే వచ్చారు. కోరం లేకపోవడంతో అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు నవీన్, శైలజ, పద్మారావ్, వందన నాగేష్, హైమాంజలి, కావ్యశ్రీరాములు, నాగలక్ష్మీ, శ్వేతలు సమావేశం గది నుంచి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో మెజారిటీ మావైపే ఉందని, ఇకపై చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి పనులు మాత్రమే జరిగేలా చూస్తామని, అడ్డగోలు నిర్ణయాలకు చెక్ పెడ్తామని స్పష్టం చేశారు.

అవిశ్వాసం వీగిపోయిన తరువాత మణికొండ మున్సిపల్ కార్యాలయం ముందు నిల్చున్న కౌన్సిలర్ల దృశ్యం

పై'చేయి' సాధించిన చైర్మన్ నరేందర్ :

మణికొండ మున్సిపాలిటీలో చైర్మన్ నరేందర్ ముదిరాజ్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయేలా చేసి, ఇక్కడ నాదే పై'చేయి' అని నిరూపించుకున్నాడు. తనపై పెట్టిన అవిశ్వాసం వీగిపోతుందని మొదటి నుంచి ఆయన తన అనుచరగణంతో చెబుతూనే ఉన్నారు. చివరికి ఆయన మాటలే నిజమయ్యాయి.

అక్రమ కట్టడాలపై అధికారులు కన్నెర్ర..

-ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో గుర్తించిన అక్రమకట్టడాలు..

-కలెక్టర్ ఆదేశాలతో కదిలిన రెవెన్యూ మున్సిపల్ యంత్రాంగం..

-అక్రమ కట్టడాలు కూల్చివేత..

ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న అధికారులు

దుండిగల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అక్రమ కట్టడాలపై ఎట్టకేలకు రెవెనూ , ఇరిగేషన్, మున్సిపల్ అధికార యంత్రాంగం కదిలింది. అక్రమ కట్టడాలను గుర్తించిన అధికారులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం దుండిగల్ చిన్నదామర చెరువులో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అక్రమ కట్టడాలను పోలీస్‌ల భారీ బందోబస్తుతో కూల్చివేశారు.

అధికారాన్ని అడ్డంపెట్టుకుని..

మాజీమంత్రి మల్లారెడ్డి అల్లుడు మల్కాజగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని దుండిగల్ మున్సిపాలిటీ, దుండిగల్ గ్రామం సర్వే నెంబర్ 405, 482, 484, 486, 488, 492లో గల లేకబడి 2811 చిన్నదామర చెరవును ఆక్రమించి సుమారు 20 ఎకరాల బఫర్, ఎఫ్‌టిఎల్‌లో శాశ్వత భవనాలు, షెడ్లు, పార్కింగ్, ప్లేగ్రౌండ్ నిర్మాణాలను అడ్డదారిలో చేపట్టడంతో గుర్తించిన అధికారులు వాటిని గురువారం నేలమట్టం చేశారు.

మర్రి అక్రమాలకు ముక్కుతాడు

2007లో హైకోర్ట్‌లో నమోదైన కేసులలో భాగంగా హెచ్‌ఎండీఏ పరిధిలోని 13 చెరువులను పరిశీలించిన ప్రత్యేక న్యాయనిపుణుల కమిటీని ఏర్పాటు చేందింది అందులో భాగంగా హైకోర్ట్ ఆదేశాలమేరకు డిప్యూటీ సోలిసిటరీ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్, గవర్నమెంట్ ప్లీడ్ శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాలతో గత వారంలో తనిఖీలు నిర్వహించింది. పత్రికలలో వరుస కథనాలతో స్పందించిన అధికారులు మర్రి రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించడంతో అక్రమ కట్టడాలకు ముక్కుతాడు వేసినట్లు అయ్యింది. ఏరోనాటికల్ కాలేజీలో ఎఫ్‌టిఎల్ బౌండ్రీలను ఏర్పాటు చేశారు.

కత్తితో పొడిచి రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణహత్య

ఉప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : పాత కక్షలతో రియల్ ఎస్టేట్ వ్యాపారిని పథకం ప్రకారం నిర్మానుషంగా ఉన్న ప్రాంతానికి పిలిపించి కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ ఆదర్శనగర్‌కు చెందిన పుస్తకాల శ్యామ్‌లాల్ కుమారుడు పి.సాయికుమార్ 43 సికింద్రాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. గతంలో ఉప్పల్‌లో ఉంటూ కారు క్రయ విక్రయాలు చేస్తుంటాడు. ఇదే క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి కూడా దిగినట్లు స్థానికులు తెలిపారు. కాగా బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో ఉప్పల్ జెన్‌ఫ్యాక్ వద్దకు రమ్మని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి పిలిపించారు. అనంతరం అతనితో గొడవ పడి కత్తితో తీవ్రంగా గాయపరిచి నిందితులు పరారైనట్లు తెలిపారు. గాయపడిన సాయికుమార్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. పాత కక్షలతోనే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు పలు కోణాలతో కేసు విచారిస్తున్నారు. మృతుడి సోదరుడు పి.సాయికిరణ్ ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
విద్యార్థులను టార్గెట్ చేస్తూ గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఎస్‌ఓటి టీం బాలానగర్ పోలీసులు కలిసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఐడిపిఎల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు విద్యార్థులు ఉన్న ప్రాంతానికి వెళ్ళి గంజాయిని విక్రయిస్తున్నారు. పక్క సమాచారం అందుకున్న ఎస్‌ఓటి పోలీసులు బాలానగర్ పోలీసులు కలిసి బుధవారం రాత్రి ఐడిపిఎల్ ప్రాంతంలో దాడి చేశారు. గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 45వేల రూపాయల విలువ గల మూడు గ్రాముల గంజాయినీ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిందితుల నుండి మూడు సెల్‌ఫోన్లు, బైకును రికవరీ చేసుకున్నారు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్పత్తులను సమీకరించి పరిరక్షించడమే లక్ష్యం

శామీర్ పేట ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : ఎల్గి ఎక్విప్‌మెంట్స్ ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటి డివిపి వాక్యూమ్ టెక్నాలజీ ఎస్‌పిఎ ఇటలీతో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది.ఇందులో భాగంగా డివిపి యొక్క యాజమాన్య వాక్యూమ్ ఉత్పత్తులను తయారు చేయ డం, సమీకరించడం పరిరక్షించడం,విక్రయించడం ఉంటాయనిఎల్గి వెల్లడించింది.

ఫిబ్రవరి 25న బాచుపల్లిలో సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక..

మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రకటన..

నిజాంపేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త
తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సెక్రటరీ జగదీశ్వర్ యాదవ్ ఆదేశాల మేరకు పురుషుల 70వ సీనియర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్ షిప్ 2024 మార్చి2 నుంచి 4వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో నిర్వహిస్తున్నారని జిల్లా సెక్రటరీ కాసాని వీరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజగిరి జిల్లా సీనియర్ పరుషుల కబడ్డీ జట్టు ఎంపికలు ఫిబ్రవరి 25 ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బాచుపల్లి కాసాని కబడ్డీ అకాడమీలో జరుగుతాయని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా సెక్రటరీ కాసాని వీరేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ ఎంపికలలో పాల్గొనదలచిన అభ్యర్థులు మేడ్చల్ మల్కాజగిరి జిల్లా స్థానికత కలిగిన అభ్యర్థులై ఉండాలని, 85 కిలోల బరువు కలిగి ఉండాలని, ఆధార్‌తో పాటు 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలను జతచేయాలని పేర్కొన్నారు. ఎంపికైన మేడ్చల్ మల్కాజగిరి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు 70వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పురుషుల పోటీలలో 2024 మార్చి2 నుంచి 4వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో పాల్గొంటుందని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం చంద్రహాస్ 9908205333, షకీల్ 7396749998లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

విశ్వవ్యాప్తంగా వంశీరామరాజు చేస్తున్న సేవలు ప్రశంసనీయం

-మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు

వంశీ రామరాజును సత్కరిస్తున్న మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:
వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు విశ్వవ్యాప్తంగా చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగరరావు అన్నారు. వంశీ సంస్థ పలు తెలుగు గ్రంథాలను ప్రచురించడం జరిగిందని గుర్తు చేశారు. తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ అక్షరయాన్ అధినేత్రి ఇనంపూడి లక్ష్మి నిర్వహణలో వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజుకు భాషకు సేవకు గుర్తింపుగా అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతఉఊ వంశీ రామరాజు తెలుగు భాషా రచయితలు, రచనలు వంశీ ప్రచురణలు ద్వారా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఆయన భాషకు చేస్తున్న సేవకు గుర్తింపుగా ఆదరణ సత్కరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ పాల్గొన్నారు. వంశీ రామరాజుతో పాటు ప్రముఖ కవి అందెశ్రీ, నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్, రచయిత్రి బండ సరోజిని, డాక్టర్ చెన్నమనేని పద్మజ తదితరులను సత్కరించారు.

24న యూఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్

హైదరాబాద్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:
అమెరికాలో ఉన్నత విద్యఅభ్యసించే విద్యార్థులు కోసం యూనిస్కోలర్స్,యునిక్రెడ్స్ సంయుక్తంగా యూఎస్ఏ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించనుంది. ఈనెల 24న (శనివారం) సోమాజిగూడ రాజ్‌భవన్‌రోడ్డులోని యూనిస్కోలర

మాట్లాడుతున్న సిపి అనురాధ

గంజాయి, మత్తుపదార్థాలు, పేకాటపై ఉక్కుపాదంతో అణిచివేయాలి

-సిద్దిపేట సిపి డాక్టర్ అనురాధ

గజ్వేల్, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త): గంజాయి, మత్తుపదార్థాలు పేకాట, జూదం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ఉక్కుపాదంతో అణిచి వేయాలని సిద్దిపేట సిపి డాక్టర్ బి.అనురాధ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ డివిజన్ పోలీస్ అధికారులతో ఏసిపి కార్యాలయంలో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన డబ్బులను త్వరగా బాధితులకు ఇప్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు జరుగకుండా గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులు డిస్పోజల్ అయ్యేవిధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫోక్సో, మహిళలకు సంబంధించిన కేసులలో ఎస్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయంలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండే విధంగా చూడాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి నేరాలకు పాల్పడేవారిపై కేసులు నమోదుచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ డిసిపి ఎస్.మల్లారెడ్డి, గజ్వేల్ ఏసిపి బాలాజీ, సైబర్ పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి సుమన్, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ రూరల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ గురుస్వామి, సైబర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌గౌడ్, డివిజన్ ఎస్ఐలు, ఐటీ కోర్, సిసిఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో కుంకుమార్చన

ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

గజ్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): పట్టణంలో శ్రీరేణుకా ఎల్లమ్మ జాతర మహోత్సవాలు గురువారంతో ముగియడంతో అమ్మవారికి లలిత సహస్ర నామానాలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు లింగంగారి రాజాగౌడ్, పంజాల గణేష్‌గౌడ్, పురోహితులు రాజశేఖరశర్మలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కృప కటాక్షాలతో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గౌడ సంఘం నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం శ్రీనివాస్‌గౌడ్, పంజాల రాజాగౌడ్, సింగీతం అశోక్‌గౌడ్, పంజాల రాజమల్లయ్యగౌడ్, జంగం మల్లాగౌడ్, జంగం ప్రవీణ్‌గౌడ్, నక్క రాములుగౌడ్, అంకూరి భూమాగౌడ్, జంగం బాలేష్ గౌడ్, గుర్రం దేవాగౌడ్, జంగం రమేష్‌గౌడ్, రాజాగౌడ్, అశోక్‌గౌడ్, తాళ్ళ నరేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, జంగం వెంకట్‌గౌడ్, బలరాం గౌడ్, నర్ర తిరుపతిగౌడ్, గణేష్‌గౌడ్, బి.స్వామిగౌడ్, బబ్బూరి స్వామి గౌడ్, నక్క రేగొండగౌడ్, పి.రాజాగౌడ్, ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో బడ్జెట్ ఆమోదం

-నిబంధనల ప్రకారమే బడ్జెట్‌ను ఆమోదించిన చైర్మన్

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఎట్టకేలకు మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కమిషనర్ నర్సయ్యలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశానికి 14 మంది కౌన్సిలర్లు గైర్హాజర్ అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనల మేరకు 24 గంటల సమయంలో ఫోరం సభ్యులు అందుబాటులో లేకున్నా బడ్జెట్‌ను ప్రతిపాదించవచ్చునే నిబంధనలు ఉన్నాయని, అందులో భాగంగా ఈ రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మాట్లాడుతూ 2024-25కు సంబంధించిన బడ్జెట్ రూ.18.55 కోట్ల అంచనాలతో రూ.27.86 లక్షలు మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అలాగే సొంత ఆదాయ వనరులు మున్సిపల్‌కు సంబంధించిన ట్యాక్స్‌లు, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన రూ.13.44 కోట్లు, గ్రాంట్ల రూపంలో రూ.4.62 కోట్లు, పన్నుల ద్వారా రూ.6.65 కోట్లు, ఫెనాల్టీల ద్వారా రూ.29 లక్షలు, పట్టణ ప్రణాళిక ద్వారా రూ.4 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.1.38 కోట్లు, సిబ్బంది జీతభత్యాల ద్వారా రూ.4.5 కోట్లు, సానిటరీ రూ.1.19 కోట్లు, ఇతర వార్డుల వారీగా రూ.65 లక్షలు, ప్రజల అవసరాల కొరకు వివిధ పనుల గురించి రూ.3 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మొత్తం ఖర్చు రూ.13.16 కోట్లు, మిగులు బడ్జెట్ రూ.27.61 లక్షలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఏదిఏమైనా బుధవారం జరిగే బడ్జెట్ సమావేశాన్ని పాలకవర్గ సభ్యుల గైర్హాజర్‌తో గురువారం మరోసారి బడ్జెట్ సమావేశం నిర్వహించి బడ్జెట్‌ను ఆమోదింపజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దురా ప్రసాద్, రహీం, ఉమర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణ

గజ్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): శ్రీసత్యసాయి ధ్యానమండలి ఆధ్వర్యంలో ఉచిత అంతర్ముఖ యోగా శిక్షణ మరియు ఉచిత మహిళా వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణ కార్యక్రమాలను మహా గురువు పరమ పూజ బిక్షమయ్య గురూజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వీడియోల ద్వారా అందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా బోధించబడునని రంజిత్ గురూజీ, మధునాల శ్రీనివాస్ గురూజీ తెలిపారు. మొదటి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, రెండవ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉంటుందని ఫిబ్రవరి 26వ తేదీన గజ్వేల్‌లోని అయ్యప్ప మందిరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

పట్టుదల క్రమశిక్షణతోనే విద్యార్థులకు భవిష్యత్ : ఎమ్మెల్సీ

కొండపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. గురువారం దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని జాగృతి అధ్యక్షుడు కాసాని బుచ్చిరెడ్డి అధ్యక్షతన వైష్ణవి గార్డెన్‌లో వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై అయన మాట్లాడుతూ ఇష్టపడి చదివి ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. గొప్ప వ్యక్తులను చూసి ఈర్ష్య పడకుండా మనం వారి నుండి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుందన్నారు. చదువుతోనే మనిషికి సమాజంలో గౌరవం, మర్యాద లభిస్తుందని తెలిపారు. ఇష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తెవాలని సూచించారు. ఈ సందర్భంగా దుద్దెడ గ్రామానికి చెందిన కోణం శ్రీకాంత్ శిరీష దంపతులు రచించిన లైఫ్ కిల్స్ విత్‌టా లైఫ్ కిల్స్ పుస్తకాన్ని అవిష్కరించి వారిని అభినందించారు. అదే విధంగా ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేసిన జాగృతి ఫ్రెండ్స్ సభ్యులను అభినందించారు. అనంతరం ప్రభుత్వ

విద్యార్థులకు బుక్స్,పారితోషకం అందిస్తున్న జాగృతి సభ్యులు

పాఠశాలలో చదివే 150 మంది విద్యార్థులకు లైఫ్ కిల్స్ పుస్తకాలను అందించారు. విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాగృతి ఫ్రెండ్స్ వారు పారితోషకం అందించారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నటనలను, నృత్యాలను అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటీసి గురజాడ బాలాజీ, డిటిఎఫ్ జిల్లా నాయకుడు బాకీ చంద్రబాను, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, దేవా సంఘం అధ్యక్షుడు బాకీ ప్రభాకర్, అదర్శ యూత్ సభ్యులు మిద్దె రమేష్, జాగృతి సభ్యులు వడ్డకొండ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, పంజాల శ్రీకాంత్, నాగరాజు, వీరేశం, నరహరి, రమేష్, గంగాధర్, వెంకట రమణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తా : ఎమ్మెల్యే

పూడూరు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ప్రాధాన్యతక్రమంలో గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాస్తానని ఎమ్మెల్యే టి రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.పూడూరు మం డలం పరిధిలోని తిర్మలాపూర్.దాని అనుబంధ గ్రామం రాకంచెర్లలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ క్రింద మంజూరీ అయిన రూ.9 లక్షల నిధులతో అంతర్గత సిసిరోడ్డు నిర్మాణపు పనుల శిలాఫలకాలను, అనంతరం తిర్మలాపూర్ గ్రామంలో యు వతీ,యువకుల ఫిట్నెస్‌కోసం రాజేందర్, పాండు బ్రదర్స్ నిర్మించిన ఆర్‌పిబాస్ ఫిట్నెస్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు రవాణా సౌకర్యం కల్పించామని,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ప్రతి పేద వాడికి ఉచితవైద్యసేవలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రతి ఇంటికి 2వందల యూనిట్లవరకు ఉచిత విద్యు త్తు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇప్పటికే వివరాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని. వారంరోజుల్లో రూ.5వందలకే గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.యువత ఫట్నెస్‌కోస్ సొంతఖర్చులతో సెంటర్‌ను నిర్మించిన రాజేందర్,పాండు బ్రదర్స్‌ను కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ పెంటయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,ఎన్కెపల్లి మాజీ సర్పంచ్ జుబ్బురాములు,డైరెక్టర్ రాము,నాయకులు గోపాల్,మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేద్దాం

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ ముదిరాజ్

పెద్దేముల్, పిబ్రవరి 22, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తామని ఆ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు జి.వెంకట్ ముదిరాజ్ అన్నారు. గురువారం పెద్దేముల్ మం డలంలోని కందనెల్లి, ఖానాపూర్, రెగొండి, కొండాపూర్,నెల్లిగడ్డతాండా, మదనం తాపూర్, దుగ్గాపూర్, చైతన్యనగర్ గ్రామాలలో గ్రామ కమిటీలను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా వెంకట్ ముదిరాజ్‌మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారేంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అమలు చేస్తోందని, ఇప్పటికే రెండు హామీలు అమలు అయ్యాయనిగుర్తుచేశారు. కాంగ్రెస్ హయంలోనే ఇం దిరమ్మ ఇళ్ళు, పించన్లు, ఆరోగ్యశ్రీ,గ్రామాల అభివృద్ధి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ తదితర పథకాలనుఅమలు చేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత మాజీ సీఎం కేసిఆర్‌దేననిఅన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, అందుకు కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కృషిచేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లొంక రాములు, రామక్రిష్ణ, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న మోదుగుపూలు

నవాపేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త పంట పొలాలగట్లు, రోడ్డుకు ఇరు ప్రక్కల బీడు భూముల్లో కాషాయపు వర్ణంలో మోదుగు పూలు కను విందు చేస్తున్నాయి. ఈ పూలలను గతం లో గ్రామీణ ప్రజలు హోలీ పండుగకు రంగోలిగా వాడుకునే వారు. పూలను కోసి ఎండబెట్టిన అనం తరం చూర్నంగా చేసి ఆచూర్నాన్ని నీటిలో కలిసి హోలీ వేడుకల్లో రంగుగా వాడుకుని పండుగను ఆస్వాధించేవారని వయోజనులు గుర్తు చేస్తున్నారు. అదేవిధంగా జౌషధంగా కూడ వినియోగించే వారని చెబు తున్నారు. మండు టెండలో కనివిందు చేస్తున్న ఈ మోదుగు పూలను పట్టణవాసులు చూసి ఫోటోలు తీసుకోవడం పూలను కొనుకుని వెంట తీసుకువెళ్లే దృశ్యాలు కనిపిస్తుంటాయి. ప్రకృతి సహజంగా కనువిందు చేసే ఈ పూల సొగసు చూడతరమా అనే ఛందనంగా ఉంటాయి. పూల ను ప్రేమించే వారు వాటిని తనివితీరా ఆస్వాధిస్తారు. మోదుగు చెట్టు పూలతో పాటు మాన వాళికి అన్నంపెట్టిన ఘనత కూడా ఈ చెట్టు ఆకు లకు ఉంది. గతంలో సహ పంక్తి భోజనాలు ఈ ఆకులతో తయారు చేసి విస్తర్లలలో భోజనాలు చేసేవారు. అంతే కాకుండా పలచని ద్రవాన్ని కూ డా ఈ ఆకులతో తయారు చేసిన డొప్పల్లో సేవించేవారు. అంతేకా కుండా మోదుగు చెట్ల ద్వారా లక్క కూడా తయారు చేస్తారు. ఆటవీ ఖాఖలో ఈ చెట్టుకు ప్రాధాన్యత ఉంది. మోదుగుచెట్లను ఆట విశాఖ అనుమతులు లేకుండా నరికి వేయకూడదనే నిబంధనలు కూడా ఉన్నాయి. అంతే కాకుండా ప్లాస్టిక్ ప్లేట్లు లేక ముందు విస్తర్లు తయారు చేసి విక్రయిం చునే వారికి ఉపాధి కూడా అందించి ఘనత ఈ చెట్లకు ఉంది. ఈ చెట్లు అన్నిరకాల నెలల్లో సులువుగా పెరిగే అరుదైన మొక్క కావడ విశేషం.

ఆలయ నిర్మాణం పేరుతో డబ్బులు వసూల్

బషీరాబాద్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ఇసుక కొరత మండలంలో పలు అభివృద్ధి పనుల్లో ఆగిపోతు న్నా యి. బషీరాబాద్ మండల అధికారులు ఇసుకకు అను మతులు ఇస్తున్నప్పటికీ నవాంద్గి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుడి నిర్మాణం కోసం డబ్బులు ఇవ్వాలంటూ అక్రమాలకు పాల్పడుతున్నాడని మండలవాసులు పేర్కొన్నారు. పూరి వివరాల్లోకి వెళితే నవాంద్గి వాగు నుంచి ఇసుక తరలించేందుకు రెవెన్యూ అధికారులు డీడీలు తీసుకుని అనుమతులు ఇస్తున్నారు. పలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి డీడీ రూపంలో డబ్బులు చెల్లించిన యజమానులు నవాంద్గి నుంచి ఇసుక తరలిస్తుండగా ఆ గ్రామానికి చెందిన ప్రతా ప్‌రెడ్డి ఆలయ నిర్మాంపేరుతో ఇసుక ట్రాక్టర్ ను అడ్డుకొని యజమాని నుంచి 500 రూపాయలు బలవం తంగా వసూలు చేస్తున్నాడని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెం డు సంవత్సరాలుగా తీసుకున్న డబ్బులతో గుడి నిర్మా ణ పనులు ఎందుకు ప్రారంభించలేదని కొంత మంది ఆయనను నిలదీశారు.లీ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగిపోవడంతో ఇసుక అనుమతి దారులు బషీరాబాద్ తహసీల్దార్ నవాంద్గి గ్రామానికి వెళ్లి ప్ర జలతో మాట్లాడారు. యజమానులు ఇచ్చింది స్వీకరిం చాలని బలవంతం చేస్తూ అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

ఇసుక అనుమతి దారులు ఆవేదన

రెవెన్యూ అదికారులు నిర్ణయించిన ధర 700 రూపా యలు డిడి రూపంలో చెల్లిస్తున్నామన్నారు. అధికా రులు నిర్ణయించిన ప్రదేశంలోనే ఇసుక తవ్వకాలు చేస్తుంటే ఆగ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి గుడి నిర్మాణం కోసం అదనంగా 500 రూపాయలు వసూ లుకు పాల్పడు తున్నారని ఇసుక అనుమతి దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పార్లమెంట్ కూడా మనదే...

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, వంశీ చంద్‌రెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందెమోహాన్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఇంటింటి ప్రచార పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేసేలా ప్రణాళిక రచించుకొని ముందుకు వెళ్లాలని యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. అదే విధంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహాన్ మాట్లా డుతూ... కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు బాబర్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల రక్షణపై తల్లిదండ్రి బాధ్యత తీసుకోవాలి : సీడీపీఓ

కొందుర్గు, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) : తమ పిల్లల రక్షణ పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ షాద్‌నగర్ ప్రాజెక్టు అధికారి నాగమణి కోరారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో రక్షా భవన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వరనయంలో బాలల హక్కులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన అవగామన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ బాలికలు బాగాచదివి మంచి ఉద్యోగాలను సాధించాలని కోరారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి బానుప్రకాష్ మాట్లాడుతూ... బాల్య వివా హాలు, బాలల హక్కులు అక్రమ దత్తత, బాలల అక్రమ రవాణా బాల కార్మికులు, చెల్డ్ హెల్ప్ లైన్ 1098, బిక్షాటన, లింగం వివక్షలు, సేవ్ టచ్, ఆన్ సెఫ్ టచ్, చదువులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సకీనా నీస్సి అం గన్‌వాడీ టీచర్లు రేవతి, సంగీత, ప్రమీల ఉపాధ్యాయురాల బృందం తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో సుల్తాన్‌పూర్ పాఠశాల ప్రతిభ

బంట్వారం, ఫిబ్రవరి 22,(ప్రభాత వార్త) : గురువారం శిక్షణ ఫౌండేషన్ సంస్థ 2023-24విద్యా సంవత్సరంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్, మండల, జిల్లా స్థాయిలలో క్విజ్ పోటీలు నిర్వహించగ, సుల్తాన్ పూర్ ఎంపీపీ విద్యా ర్థులు తమ ప్రతిభను చాటి, మండల స్థాయి పోటీలకు అర్హత సాదించారు. బంటారం కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలో కాంప్లెక్స్ పరిధిలో గల వివిధ పాఠశాలలకు చెందిన విధ్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రదానోపాద్యాయులు డి.శేఖర్ ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ప్రధానోపద్యాయులు రామచంద్రయ్య, టీయూటీఎఫ్ అధ్యక్షుడు బి. సుదర్శన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మరియు శిక్షణ ఫౌండేషన్ సిబ్బంది కాశీనాథ్, నందిని, రాజు, నాగరాజు, భిమేశ్, సుధాకర్, అశోక్ పాల్గొన్నారు.

విజయవంతంగా విజయ సంకల్ప యాత్ర

వికారాబాద్,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర వికారాబాద్ నియోజకవర్గం లోని, దారూర్ మండలం కేంద్రం, వికారాబాద్ పట్టణం లో విజయ వంతం అయ్యిందని బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయ సంకల్ప యాత్ర విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో చేవెళ్ల పార్లమెంట్ స్థానం అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. 60 రోజుల పాటు ఒక సైనికుల్లా పని చేసి చేవెళ్ల పార్లమెంటు గడ్డపై బీజేపీ జెండా ఎగుర వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి మూడవ సారి మోడీ ప్రధాన మంత్రి ని చేయడంలో మన చేవెళ్ల ఎంపీ స్థానం ఉండేలా కృషి చేయాలని తెలిపారు. ఏవైనా లోటు పాట్లు ఉంట్లే సరిదిద్దుకుని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.

పిఎం కిసాన్ యోజన పథకానికి రైతులు ఈకేవైసి తప్పనిసరి

మొయినాబాద్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:

గ్రామాల్లోని వ్యవసాయం చేసుకునేటువంటి రైతులంతా పిఎం కిసాన్ యుజవన పథకం కొరకు ఈకేవైసి తప్పనిసరి చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీత రైతులకు సూచించారు. మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి మరియు తోల్కట్ట గ్రామాల రైతులను మండల వ్యవసాయ అధికారి రాగమ్మతో కలిసి రైతుల పంట పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గీత మాట్లాడుతూ ప్రతి రైతు పిఎం కిసాన్ యోజన లబ్ధి కొరకు తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేయించుకోవాని తెలిపారు. మండలంలోని ఇంకా 150 మంది రైతులు ఈకేవైసీ నమో దు చేసుకోవాలని లేదంటే నష్టపోతారని తెలియజేశారు. దానితోపాటు రైతులు వేసిన వరి నాట్ల పొలాలను సందర్శించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరికి ఆగ్గి తెగులు తగిలే అవకాశం ఎక్కువగా ఉందని దాని యొక్క నివారణకు 0.6 గ్రాముల ట్రైసోలోజల్ లేదా 1.5మి ల్లిలీటర్లకు ఎంతో ఏసో ప్రోతై అయోలిన్ లీటమీటికి పిచాకారి చేయా లని తెలియజేశారు. వరి యొక్క కాండం తాలుకు ఈ వాతావరణం అనుకూలంగా ఉంటుంది గనుక వరిపిలకలు పెట్టే సమయంలో కార్బోహైడ్ క్లోరైడ్ ఫోర్ జి ఎకరంకు 5 కిలోల తీసుకున్నట్లయితే రైతు లు నష్టపోకుండా వారిని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అదికారి రాగమ్మ, ఏఈవో కుమార్ రైతులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఆ

ఆదిలక్ష్మి ఆశ్రమంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం దృశ్యం

విజయ సంకల్పయాత్రను విజయవంతం చేద్దాం

-బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్

న్యాల్‌కల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌పాటిల్, మండల అధ్యక్షుడు ఓంకార్‌యాదవ్ అన్నారు. గురువారం ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమంలో ఓంకార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌పాటిల్ హాజరయ్యారు. కార్యక్రమనికి ముందు ఆశ్రమంలోని ఆదిలక్ష్మి అమ్మవారిని, పాండురంగ సమేత రుక్మిణి మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ పాటిల్, ఓంకార్‌యాదవ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహరాబాద్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో పార్లమెంట్ తలుపులు తట్టేలా మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఈదులపల్లి ఈరణ్ణ, నాయకులు బడశేషి శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

గంగ్వార్‌లో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

ఎన్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండలంలోని గంగ్వార్ గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారంచుట్టారు. సిసి రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే గ్రామస్థులకు సౌకర్యంగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు బలరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, గొల్ల వెంకటేశం పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేకఅధికారి రాజిరెడ్డి, పంచాయతీకార్యదర్శి వివేక్, పాల్గొన్నారు.

పాపన్నపేటలో స్వపరిపాలన దినోత్సవం

పాపన్నపేటలో స్వపరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా షాహిద్ ఆఫ్రీది, అదనపు కలెక్టర్‌గా అక్షయ, జిల్లా విద్యాధికారిగా కీర్తన, డిప్యూటీ డీఈఓగా గోపిచంద్, ఏఎంవోగా శ్రీజ, మండల విద్యాధికారిగా చందన, నోడల్ అధికారిగా అఖిల, మండల ప్రత్యేక అధికారిగా విష్ణుతేజ, ప్రధానోపాధ్యాయులుగా రాకేష్, వంశీ, ఉపాధ్యాయులుగా త్రిష, లహరిక, భువన, వింధ్య, వికాస్, సోను, విష్ణు, వర్ష, మౌనికలు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వెంకేశం, చంద్రమోహన్, యశోద, సుకన్య, భట్టు నాగరాజు, శశికుమార్‌రెడ్డి, అశోక్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ఫైర్ సేఫ్టీపై గురుకుల విద్యార్థులకు అవగాహన

అగ్ని ప్రమాదాలపై రక్షణకు అవగాహన కల్పిస్తున్న అదికారులు

జహీరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండలంలోని అల్గోల్ గ్రామ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం జహీరాబాద్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనల ద్వార విద్యార్థులకు చూపించారు. ఎమర్జెన్సీ కాల్ నంబర్ 101, ఇతర జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ కేయస్ జమీల్, జె రాములులు తెలిపారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ శ్రీనివాస్, ఫైర్‌మెన్ మహమ్మద్ రఫీయుద్దీన్, నాగార్జున, రహీమ్‌పాష, ఇబ్రహీమ్, డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్, స్టాఫ్ నర్స్ సోలోమాన్ రాజ్, ఇమ్రాన్, పీటి అనిల్, కాజిమ్, జూనియర్ అసిస్టెంట్లు సాగర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంకు శివస్వాముల పాదయాత్ర

మనూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండలంలోని తుమ్మూర్ గ్రామానికి చెందిన శివస్వాములు గురువారం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీశైలంలో భ్రమరాంబతో కొలువున్న శ్రీమల్లికార్జునస్వామి ఆలయానికి పాదయాత్రగా పయనమయ్యారు. నారాయణఖేడ్ శాసన సభ స్థానం నుంచి ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై విజయం సాధించి శాసన సభ మెట్లు ఎక్కడంతో మొక్కుబడులు చెల్లించుకునేందుకు శ్రీశైలంకు పాదయాత్రగా వెళుతున్నట్ల శివస్వాములు పేర్కొన్నారు.

సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవు : ఎంఇవో

పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని మండల విద్యాధికారి నీలకంఠం హెచ్చరించారు. గురువారం ఎల్లాపూర్, తమ్మాయిపల్లి, చీకోడ్, మల్లంపేట, కుర్తివాడ పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో జరుగుతున్న తొలిమెట్టు లక్ష్య కార్యక్రమం అమలు, ఉపాధ్యాయుల బోధనలను, రికార్డులను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఎంఈఓ విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబాలు రాబట్టుకున్నారు. 10 విద్యార్థులు రానున్న పరీక్షల్లో పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, రాజయ్య, గణేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో విద్యార్థులకు ప్రశ్నలు వేస్తున్న ఎంఈఓ

పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి

సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పొద్దు తిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సుడా మాజీ డెరెక్టర్, బీర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో 3 వేల ఎకరాల పత్తిపంట సాగు, జిల్లాలో 10వేల ఎకరాల పైన సాగు జరిగిందని తెలిపారు. పంట మార్పిడితో భాగంగా రైతులు పొద్దుతిరుగుడు సాగు చేసుకున్నారని, గత సంవత్సరం దాదాపు 4వేల మంది రైతులు 37,900 క్వింటాల్ల పొద్దు తిరుగుడు పండించారన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ప్రత్యేక చొరవతో గత సంత్సరం రాష్ట్రంలోనే మొదట సిద్దిపేటలోని మార్కెట్‌యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించమన్నారు. ఈ సంవత్సరం సిద్దిపేట నియోజకవర్గంలో దాదాపు 2వేల మంది రైతులు 3 వేల ఎకరాల్లో పొద్దు తిరుగుడు సాగు చేశారని, పొద్దు తిరుగుడు పండించిన రైతులు మద్దతు ధర రాకపోవడం వల్ల తీవ్రంగా నష్టపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం మద్దతు ధర రూ. 6760 ఉండగా మార్కెట్లో మాత్రం రూ.4వేల నుంచి రూ.5వేలకే రైతులు అమ్ముకుంటున్నారని ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రతి క్వింటాలుకు రైతులు దాదాపు రూ. 2 వేలు నష్టపోతున్నారని, గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే హరీష్‌రావు చొరవతో మార్కెట్ యార్డులో మద్దతు ధరకు రైతుల నుంచి పొద్దు తిరుగుడు విత్తనాలు కొని రైతులను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ప్రభుత్వ చొరవ చూపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు సన్‌ఫ్లవర్ కొని రైతుల ప్రయోజనాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్స్ దరిపల్లి శ్రీను, సత్తిరెడ్డి, మోహిజ్, సంతోష్, కదుర్ల హేమంత్‌లు పాల్గొన్నారు.

సూడా మాజీ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న మచ్చ వేణుగోపాల్‌రెడ్డి

బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన స్వయం పాలనా దినోత్సవం

ఘనంగా స్వయం పాలనా దినోత్సవం

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల కలిసి స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డిఈవోగా వినయ్, ఎంఈవోగా వెంకటేశ్, ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్ధన్ విధులు నిర్వహించగా ఉపాధ్యాయులుగా శ్రీవాణి, సంధ్య, అంకిత, విజయలక్ష్మి, మనోహర్‌బాబు, రాజేందర్, రవీందర్, సాయికిరణ్, లక్ష్మణ్, మనీశ్వర్, మహేశ్‌లు విధులు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, శివశంకర్, శ్రీనివాస్, జగదాంభ, ఉపేందర్, హైదర్, షరీఫ్, శివపార్వతి, నీలిమా, శేఖర్, సిఆర్‌పి రాధాగోపాల్, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణ పాల్గొన్నారు.

నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల2 లో...

స్వయం పాలనా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రాథమిక పాఠశాల 2లో గురువారం ఘనంగా స్వయం పాలనా దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల 2 విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు భోదించడం జరిగింది. డిఈవోగా మాధవ్, ఎంఈవోగా జాహ్నవి, హెచ్ఎంగా చైతన్య, ఉపాధ్యాయులుగా దుర్గాభవాని, సిద్ధార్థ, జితేందర్, భవ్య, నవ్య, అభినయశ్రీ, అక్షిత, భవ్యశ్రీ, మనస్విని, అలీనా, మీనాజ్, జైనాబ్, అద్నాన్ లు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. అంతేగాక సాంస్కృతిక కారక్రమంలో భాగంగా విధ్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు, ఉపాధ్యాయులు వాణిశ్రీ, కెవిఆర్ నాయుడు, ఊహి, మోహన్‌రావు, సునీత, అస్రాషాహిన్, బుష్రా ఫాతీమా, ఇంతియాజ్, అలీఖాన్, ఎంఐఎస్, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

మందు బాబులకు అడ్డాగా మారిన పాఠశాల వరండా

పాఠశాల వరండాలో మద్యం సీసాలు

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నచింత కుంట గ్రామంలోగల పాఠశాల వరండా మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి సమయాల్లో గ్రామంలోని కొందరు మందు బాబులు ఈ పాఠశాల వరండాను ఎంచుకొని మద్యాన్ని తాగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అంతే గాక తాగిన మద్యంసీసాలను తీసి వేయకుండా అలాగే ఉంచి వెళ్లడం జరుగుతందని తెలిపారు. ఇక్కడ మద్యం తాగుతుండటంతో చుట్టు పక్కలగలవారికి ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. విద్యాబుద్ధులు నేర్చు కునే పాఠశాలలో మద్యం తాగడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తు న్నారు. అటుగా వెళ్ళే వారికి సైతం ఎన్నో ఆటంకాలుజరుగుతున్నాయని వాపోయారు. ఈ మేరకు సంబందిత అధికారులు ఈ పాఠశాల వరండాలో మధ్యం సేవిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకొని పాఠశాలలో వరండాలో మధ్యం సేవించడం నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నర్సాపూర్ పట్టణంలో నూతన మీ సేవా కేంద్రాన్ని ప్రారంబిస్తున్న మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ తదితరులు

నర్సాపూర్‌లో మీ సేవా కేంద్రం ప్రారంభం

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విజేత స్కూల్ దగ్గర నూతనంగా మీ సేవా కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ప్రత్యేక పూజలుచేసి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా నర్సాపూర్‌లో మీసేవా కేంద్రాలు సరిగా లేకపోవడంతో గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈమేరకు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా మీసేవా నిర్వాహకులు మహేశ్‌ను ఆయన అభినందించారు. ప్రజలు ప్రభుత్వ సేవలను ఈ మీసేవా కేంద్రం ద్వార సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: 10 వార్డులో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ అన్నారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులోని శ్రీరాంనగర్ కాలనీలో దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఈ సిసి రోడ్ల పనులను ఆ వార్డు కౌన్సిలర్ బుచ్చెష్‌యాదవ్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సిసి రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఈ వార్డులో సిసి రోడ్ల నిర్మాణాలు లేక పోవడంతో ఈవాడ ప్రజలు అనేక అవస్థలు పడ్డారని తెలిపారు. ఈమేరకు మున్సిఫల్ నిధులు నుండి ఈ వార్డులో సిసి రోడ్లను వేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులల్లో నాణ్యత గా ఉండేవిదంగా చేయాలని సదరు కాంట్రాక్టర్ కు మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బుచ్చెష్‌యాదవ్, శానిటెరి ఇన్స్ పెక్టర్ సల్ల మురళీ, వార్డు అఫిసర్ ఉదయ్‌కుమార్, నర్సింగ్ జేమ్స్, వార్డు నాయకులు, చంద్రశేఖర్‌గుప్త, కొండికుమార్, కృష్ణ, శ్రీకాంత్, నాగభూషణం, ఫైజాన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: చిన్నారులను కిడ్నాప్ చేస్తున్న గ్యాంగులు తిరుగుతున్నాయని వాల్పప్, సోషల్ మీడియిలో మెస్సేజీలు చూసి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పట్టణ ఎస్ఐ ఎన్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొత్తగా, అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. అనుమానంతో వ్యక్తులపై దాడులు చేసి గాయపర్చవద్దని, చట్టాన్ని ఎవరై తమ చేతుల్లోకి తీసుకోకూడదని సూచించారు. దాడులు చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానితులు కానవస్తే పోలీసులకు సమాచారం అందించాలని, విచారణ జరిపి చట్టరీత్య చర్యలు పోలీసులు తీసుకుంటారని పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

ములుగు, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మద్యానికి బానిసైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండలం కొత్తూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన చెట్టి నాగరాజు గౌడ్(30) కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యల కారణంగా మద్యానికి బానిసై ప్రతి రోజు మద్యం తాగుతూ ఉండేవాడు. మద్యం తాగడం వల్ల ఎవరూ పని ఇవ్వకపోవడంతో డబ్బులకు ఇబ్బంది కలుగుతుందని మనస్థాపంతో జీవితంపై విరక్తిచెంది ఈనెల 16వ తేదీన ఇంటి వద్ద గడ్డి పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

గత పాలకుల నిర్లక్ష్య ఫలితం మెదక్ వెనుకబాటు

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: గత పాలకుల నిర్లక్ష్యం వల్లే మెదక్ వెనుకబడిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో 72 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రం పూర్తిగా అప్పులపాలైందని, ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేయని అవినీతి లేదని, లక్షల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించి, అవినీతికి పాల్పడి జేబులు నింపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తానని స్పష్టం చేశారు. అనంతరం గవ్వలపల్లిలోని శివాలయంలో, ధర్పల్లిలోని ఊరడమ్మ, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దన ఘట్టమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పట్టణానికి చెందిన మహేష్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. చందాపూర్‌కు చెందిన భూదయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రూ.10వేలు, అదే గ్రామానికి చెందిన పేద కుటుంబమైన గౌస్ ఇంటి నిర్మాణానికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, తహసీల్దార్ మన్నన్, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌గౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, గంగానరేందర్, రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, సిద్దిరాములు, రంగారావు, రాంచందర్, కోడూరి రమేష్‌లు గౌడ్‌లు పాల్గొన్నారు.

దర్పల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, పాడి పశుసంపద వృద్ధిచెంది ఆర్థికంగా అభివృద్ధిలో ఉండేలా దీవించాలని విఠలేశ్వరుడిని వేడుకున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పోడిచన్‌పల్లి గ్రామంలో విఠలేశ్వర దేవాలంయలో విగ్రహ ప్రతిష్టాపన పూజాకార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే పూజా కార్యమ్రాలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్థుల కోరిక మేరకు హామీ ఇచ్చారు. లక్ష్మీనగర్‌లోని ఎస్ఆరన గార్డెన్‌లో కాంగ్రెస్ కార్యకర్త కుమార్తె వివాహంలో పాల్గొని నూతన దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యనరకమంఓల నాయకులు ప్రశాంత్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, బాగా రెడ్డి, ఆరేపల్లి రాజశేఖర్, పార్థ నర్సింలు, ఇంద్ర సేన తదితరులు పాల్గొన్నారు.

జంగరాయిలో ఉత్సవాలకు ముస్తాబైన దుర్గమ్మ ఆలయం

నేటి నుంచి ఆలయ వార్షికోత్సవాలు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండల పరిధి జంగారాయిలో నేటి(శుక్రవారం) నుండి దుర్గమ్మ ఆలయ పదవ వార్షికోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు, మొదటిరోజు గణపతి పూజ,నవగ్రహాపూజ, దుర్గాహోమం, రెండవ రోజు పాపమ్మ, అమ్మవార్లకు అభిషేకం, మూడవ రోజు అమ్మవారి ఒడి బియ్యం, అన్నధాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని వారు కోరారు.

వాసవీ కాలనీని పరిశీలించిన కార్పొరేటర్



వాసవి కాలనీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వాసవీ కాలనీని గురువారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి అధికారులతో కలసి పరిశీలించారు. కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకావడంతో కాలనీలో రోడ్డు ఎక్కడ వేయాలని అని కార్పోరేటర్ పరిశీలించారు. వర్షాకాలంలో నీరు నిలువ ఉండకుండా రోడ్డు నిర్మించాల్సి ఉందని సూచించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులకు కార్పోరేటర్ అడిగితెలుసుకున్నారు. పాత విద్యుత్ స్థంభాలను మార్చి కొత్తవి అమర్చాలని కాలనీ వాసులు కోరినట్లు కార్పోరేటర్ వివరించారు. కార్యక్రమంలో వీరేశం,మురళి, కృష్ణ, సిఎం మల్లేష్, మల్లికార్జున్, ప్రకాష్, శోభా, ఖాజా, మహేష్, మోహన్, నర్సి రెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: రామచంద్రాపురం 3వ బ్లాక్ నివాసి కుశాంగుల స్రవంతి అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు తెలుసుకున్న పిఎన్ ఫౌండేషన్ ద్వారా పిఎన్ ఫౌండేషన్ చైర్మన్ బూరుగడ్డ రాకేష్‌రాజ్ అంతక్రియలకు 5వేల నగదును కుశాంగుల భిక్షపతికి అందచేశారు. కార్యక్రమంలో విజయ్, యాదగిరి,ప్రకాష్, మోహన్ పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకునే ఆపద్భాందవుడు మైనంపల్లి

హవేళిఘనపూర్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: ప్రతి పేదవారిని ఆపదలో ఆదుకునే ఆపద్భాందవుడు మైనంపల్లి హనుమంతరావు అని కాంగ్రెస్ నాయకులు పరశురాంగౌడ్ అన్నారు. గురువారం గామానికి చెందిన అల్లి భూపాల్‌కు కాంగ్రెస్ నాయకుల ద్వారా 50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామంలో ఇటీవల నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవానికి హాజరైన మైనంపల్లి హనుమంతరావు గ్రామానికి చెందిన అల్లి భూపాల్‌కు పక్షవాతంవచ్చి కుటుంబం ఉపాధి కోల్పోవడంతో ఆయనను పరామర్శించారు. భూపాల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితుడు భూపాల్ మాట్లాడుతూ కుటుంబ పోషణ భారమై ఆరోగ్యం సహకరించకపోవడంతో కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆపద్భాందావుడిలా మైనంపల్లి హనుమంతరావు ఆర్థిక సహాయం చేసినందుకు జీవితాంతం నా కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన గుల్ల కుంట సాల్మన్‌కు 15వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు మంజూల సిద్దగిరి గౌడ్, నాయకులు పరశురామ్ గౌడ్, వెంకట్‌రాములు, డాక్టర్ రాములు, చిట్యాల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, రిజ్వాన్,ఆదిల్ పాషా, ప్రశాంత్ దాసు, జి రాము, మాజీ సర్పంచి కిష్టయ్య, లెంక రాజు, లెంక గోపాల్, వెంకట్ యాదగిరి, పద్మారావు, శ్రీకాంత్, సన్నీ, రాములు పాల్గొన్నారు.

బిజెపి అమీన్‌పూర్ మున్సిపల్ కార్యవర్గం

అమీన్‌పూర్ మున్సిపల